JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 04-09-2025
Medchal - Malkajgiri । Thursday 04-09-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 99 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 99 । Pages : 8 । ₹: 5

తెలుగులో మెగాస్టార్ చిరంజీవి, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో వరుస సినిమాల్లో నటించింది. అలాగే కోలీవుడ్ స్టార్ సూర్యతో బ్లాక్ బస్టర్ హిట్ మూవీ చేసింది.కానీ ఇప్పుడు ఆమె సినిమాలకు దూరంగా ఉంటుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ముంబైకి చెందిన వ్యాపారవేత్త అక్షయ్ వర్దేని ప్రేమ వివాహం చేసుకుంది సమీరా రెడ్డి. వీరికి పాప, బాబు ఉన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉన్న సమీరా.. సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా తన ఫ్యామిలీతో కలిసి వినాయక పూజ చేసినట్లు తెలుపుతూ తన ఫ్యామిలీ ఫోటోస్ పంచుకుంది. అందులో సమీరా రెడ్డి కూతురు, కొడుకు ఎంతో క్యూట్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే.. పెళ్లి తర్వాత పూర్తిగా బరువు పెరిగిపోయింది సమీరా. దీంతో ఆమె లుక్స్ పై నెట్టింట విపరీతమైన ట్రోల్స్ జరిగాయి. ట్రోల్స్ తనను అంతగా బాధపెట్టలేదని తెలిపింది.



## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 3 :

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు.దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పింది.

...మిగతాది 2 లో




## పేద ఆడబిడ్డ సొంతింటి కల నిజం

నిరుపేదల భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఒక్కటే మార్గమని, వారి చదువుల కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. పేదలకు చదువు చెప్పించి సమాజంలో ప్రయోజకులను చేయాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.

జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి పాల్గొన్నారు. అనంతరం దామరచర్లలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. "నిరుపేదలకు పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు అందుబాటులో లేవు. పేదవాడి బాధలు తీరాలంటే చదువు కోవడం ఒక్కటే మార్గం. చదువు చెప్పించి మిమ్మల్ని ప్రయోజకులను చేయాలన్న సంకల్పంతోనే వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్

...మిగతాది 2 లో

## భారత్‌కు ఇంకా చౌకగా రష్యా చమురు



జయభేరి, న్యూఢిల్లీ :

అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019, 2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024, 25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024, 25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై

...మిగతాది 2 లో

## మేడారం జాతరకు 1500 కోట్లు కేటాయింపు



- కవిత ఎపిసోడ్ పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా
- మంత్రి సీతక్క



జయభేరి, ములుగు :

సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మంత్రులు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ను పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై సూచనలు చేసారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ... మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలి. మహా మేడారం జాతర లోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టండి. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టండని అన్నారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుంది. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలి. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర

...మిగతాది 2 లో

## బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం

- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- ఆర్థిక వనరులు పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు
- పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన
- 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు




జయభేరి, అమరావతి, సెప్టెంబర్ 3:

స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థికఆర్థికేతర

...మిగతాది 2 లో

## జీఎస్టీపై కేంద్రం సంచలన నిర్ణయం

- ఆ రెండు శ్లాబ్‌లు తొలగింపు.. తగ్గనున్న వాటి ధరలు..



జయభేరి, న్యూఢిల్లీ :

ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం దేశ ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం రాత్రి 9 గంటల వరకు అంటే ఏకంగా 10 గంటల పాటు కొనసాగింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12, 28శాతం రెండు శ్లాబ్‌లను తొలగింపుకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేశారు. అదేవిధంగా లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధించేందుకు జీఎస్టీ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

...మిగతాది 2 లో

## సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్

2 లో



## ఎట్టకేలకు రాజీనామా..

ఈరోజు నేను, రేపు కేసీఆర్.. ఆ 6 అడుగుల బుల్లెట్‌తో జాగ్రత్తగా ఉండండి. కవిత కీలక వ్యాఖ్యలు కేసీఆర్ కూతురు కవిత వ్యవహారశైలి రోజుకో మలుపు తిరుగుతోంది. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం మొదలు పెట్టిన కవిత మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు.

జయభేరి, హైదరాబాద్ :

గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నాయకులపై విమర్శలు చేస్తూ వస్తున్న కవిత సోమవారం ఏకంగా పేర్లతో సహా టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ సీబీఐ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో పార్టీ ఉంటే పోతే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే హరీష్‌రావు, సంతోష్‌రావుల వల్ల పార్టీ నాశనం అయ్యిందంటూ వ్యాక్యానించారు. దీంతో ఈ విషయాన్ని కేసీఆర్ సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన అనంతరం కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే కవిత మంగళవారం పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్పీకర్ ఫార్మాట్‌లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పంపుతున్నట్లు తెలిపారు. ఇక బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు... ఈ లేఖను బిఆర్ఎస్ పార్టీకి పంపిస్తున్నట్లు తెలిపారు.

**ఆరడుగుల బుల్లెట్ ఎవరికి గాయం చేస్తుంది.?**

హరీష్‌రావును ఉద్దేశిస్తూ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత మాట్లాడుతూ.. "అసెంబ్లీలో కాళేశ్వరం

...మిగతాది 2 లో

# గత ప్రభుత్వ హయాంలో అన్ని తప్పులే!

- చట్టం ముందు ఎవరు తప్పించుకోలేరు..
- బిఆర్ఎస్ పార్టీపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 03 :**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని తప్పులే జరిగాయి. చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని, దీని ఆధారంగా తమపై ఏకపక్షంగా చర్యలు తీసుకోకుండా అడ్డుకోవాలని కోర్టును ఆశ్రయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్ రావు నిజాయితీ నిబద్ధత ఎట్టకేలకు ప్రజలకు తెలిసిపోయిందని, కన్న కూతురు కవితే కన్న తండ్రి కేసీఆర్, హరీష్ రావులపై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వాస్తవాలు చెబుతుంటే జీర్ణించుకోవడంలేదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ కన్న కూతురు కవిత కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి గురించి ప్రస్తావిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని, అందుకే కవితను పార్టీ నుండి బహిష్కరించారని ఎమ్మెల్యే శంకర్ ఎదేవా చేశారు. గత పది ఏళ్లలో అవినీతి అక్రమాలు పెచ్చుమిరిపోయాయని వేల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం దండుకుందని ఆరోపించారు. వాస్తవాలను చెబుతుంటే ఉల్టా చోర్ కొత్వాల్ దాటా అన్నట్లు అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను కాల్చడం ఏమిటని ప్రశ్నించారు. ల్యే శంకర్ అన్నారు. 10 సంవత్సరాల పాటు తెలంగాణ సెంటిమెంట్ తో రాష్ట్రాన్ని ఏలిన పాలకులు ఇప్పుడు మట్టి కొట్టుకుని పోయే సమయం ఆసన్నమైందని ఇదంతా వాళ్లు చేసుకున్న పాపమే అని అన్నారు. బ్రిటిష్ పాలనకు ఆనాడు చరమగీతం పాడాక కాంగ్రెస్ ప్రభుత్వం పదుల సంఖ్యలో సాగు తాగు నీటి కోసం అనేక ప్రాజెక్టులను నిర్మించిందని అన్నారు. ప్రజలదనాన్ని పది సంవత్సరాలు దుర్వినియోగం చేసి ఇప్పుడు ప్రకల్పాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల కోసం మాత్రమే పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, రఘునాయక్, మసూద్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి,, అశోక్, రాయికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## నిర్వాహకులకు శుభాకాంక్షలు

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**
Fire Rally బ్యాడ్మింటన్ అకాడమీని ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. మాణిక్ సాయి ఎంక్లెవ్ కాప్రాలో Fire Rally బ్యాడ్మింటన్ అకాడమీనీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని గణనాథులను దర్శించుకున్న సింగిరెడ్డి పద్మారెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ 5వ డివిజన్ NIN కాలనీ ఫ్రీ విలేజ్ కాలనీ, NIN కాలనీ శివాలయంలో మహిళల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఫిసి బిల్డింగ్ చౌరస్తాలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నమాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, ఆయా కాలనీల అసోసియేషన్ సభ్యులు యువకులు, మహిళలు పాల్గొన్నారు.





## కర్ణాటక కాంగ్రెస్ లో మరోసారి ముసలం

**జయభేరి, బెంగలూర్, సెప్టెంబర్ 3 :**
కర్ణాటక కాంగ్రెస్ లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు. ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి) వెంట వెళ్లబోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారంటూ డీకే పేరును ప్రస్తావించకుండా విమర్శలు చేశారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తన తండ్రి పదవి పోవడం వెనుక రహస్య హస్తం ఉందంటూ ఆరోపణలు గుప్పించారు. ఇలా సిద్ధరామయ్య, డీకే వర్గీయులు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకోవడం కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి అలజడి మొదలైంది.

## ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా మహాలక్ష్మి




**జయభేరి, బేతంచర్ల:**
బేతంచర్ల పట్టణానికి చెందిన ఆశా వర్కర్ కోట్ల.మహాలక్ష్మిని గత నెల 30, 31వ తేదీలలో కడప నగరంలో జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ మహాసభలో రాష్ట్ర సమితి సభ్యురాలుగా ఎన్నిక అవటం పట్ల ఏఐటియుసి మండల కార్యదర్శి తిరుమలేష్, ఆశ వర్కర్లు వెంకటలక్ష్మి, పుష్పావతి, నాగేంద్రమ్మ, రమాదేవి, రామాంజనమ్మ, సిపిఐ యూనియన్ సభ్యులు, ఏఐఎస్ఎఫ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని పని ఒత్తిడి తగ్గించి, ఉన్నత విద్యావంతులైన ఆశ వర్కర్లను సెకండ్ గ్రేడ్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవి ఇచ్చిన ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# డ్రైనేజీ సమస్య తీరేదాకా విశ్రమించం

- స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి
- కాలనీల ప్రజలతో కలిసి సాగర్ హైవే దిగ్భంధం
- జలమండలి 10వ డివిజన్ కార్యాలయంలో బైఠాయించిన కార్పొరేటర్, ప్రజలు
- వంటా వార్పు కార్యక్రమంతో నిరసన
- సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్



**జయభేరి, ఎల్బీనగర్ :**
బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీ పరిసర కాలనీలా డ్రైనేజీ సమస్య పరిష్కారం అయ్యేవరకు విశ్రమించేది లేదని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీల ప్రజలతో కలిసి సాగర్ హైవే దిగ్బంధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సాగర్ కాంప్లెక్స్ సిరిపురం పరిసర కాలనీల డ్రైనేజీ మరియు వరద నీరు సాగర్ హైవే కల్వర్టు నుంచి అటవీ ప్రాంతం గుండా బయటకు వెళ్తుంది కాగా అటవీ శాఖ అధికారులు కల్వర్టును మూసివేయడంతో మురుగునీరు వెనక్కి రావడం జరుగుతుంది.



దీనిపై ఆగ్రహించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సాగర్ హైవేను దిగ్బందించడం జరిగింది. అత్యవసర సమస్యగా డ్రైనేజీని చూడవలసిన అధికారులు నిర్లక్ష్యంతో సమస్యను సాగదీస్తుండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన నిర్వహిస్తుంటే వనస్థలిపురం పోలీసులు కార్పొరేటర్ ను కాలనీవాసులను బలవంతంగా తీసుకెళ్లడం సమంజసం కాదన్నారు. అనంతరం జలమండలి 10వ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావుతో కలిసి బైఠాయించి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జలమండలి, అటవీ శాఖ అధికారుల సమన్వయ లోపంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. అటవీ శాఖ అధికారులు ఏకపక్షంగా కల్వర్టును ఎలా మూసివేస్తారని ప్రశ్నించారు. వరద నీరు మురుగు నీరు వెనక్కి వెళ్లి కాలనీలను ముంచేస్తే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. రెండు శాఖల అధికారులు కూర్చుని సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాలనీవాసులు, మహిళా సభ్యులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నాడు సమస్యల వెల వెల.. నేడు అభివృద్ధి దిశగా తెలంగాణ

- ప్రజా పాలన లో ప్రతి ప్రజా మౌలిక సమస్యలను పరిష్కరిస్తాం
- దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు
- కాంగ్రెస్ అంటే ప్రజల పార్టీ.. బండ్లగూడ మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్
- తెలంగాణ అభివృద్ధి చెందాలంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం
- దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కిషన్ ప్రసాద్



**జయభేరి, దమ్మాయిగూడ :**
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు అండగా నిలుస్తుంది. అని చెప్పడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. 10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర సమితి పరిపాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి ఇలా మారిపోయి ప్రజల్ని పట్టించుకునే నాయకుడే లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న నాటి నుండి మొన్నటి వరకు ఐదో వార్డ్ దమ్మాయిగూడ లోని డ్రైనేజీ అభివృద్ధి పనులకు నోచుకోలేకపోయింది. ప్రజలు ఈ డ్రైనేజీ ఇబ్బంది వల్ల రోగాల బారిన పడి వచ్చే వాళ్లు కూడా ఇబ్బంది పడే లాగున ఉన్న ఈ డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసేందుకు గతంలో మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, బండ్లగూడ మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, కాలనీ నాయకులు కాలనీ వాసుల సహాయ సహకారాలతో దమ్మైగూడ మున్సిపాలిటీ లోని 5వ వార్డు లోపల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు దాదాపు ఎనిమిది లక్షల 50 వేల నిధులతో ఠాకూర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా దమ్మైగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండి ప్రజా పాలనలో ప్రతి ఒక్క మౌలిక వసతుల సకల సదుపాయాలను వెంటనే పరిష్కరించడానికి పార్టీ ప్రజల వద్దకే వస్తుందంటూ ఇది ప్రజల పార్టీ అంటూ ఆయన మీడియా ముందు తెలియజేశారు. అంతేకాకుండా ఠాకూర్ కాలనీవాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరగడంతో ఆనందంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేసి పార్టీ నేతలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద్ సింగ్, దిలీప్, బజరంగ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, సాయి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విజయపథం లో వంద రోజుల ప్రణాళిక

- మున్సిపల్ కమిషనర్ లింగస్వామి సారధ్యంలో అవగాహన కార్యక్రమాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 3:**
యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక దిగ్విజయంగా కొనసాగుతోంది. మున్సిపల్ కమిషనర్ లింగస్వామి ఎప్పటికప్పుడు జరుగుతున్న ప్రణాళిక పనులపై అన్ని విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షలు నిర్వహిస్తూ... ఆయా స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు కొనసాగుతున్నారు. బుధవారం యాదగిరిపల్లి 2వ వార్డులో అవగాహన కార్యక్రమం నిర్వహింప జేశారు. ఆయన ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త పై, హోమ్ కంపోస్ట్ చేసే విధానము పై అవగాహన, రోడ్లు శుభ్రం చేయుట, పరిసరాలు శుభ్రంగా ఉంచుకొనుట, ప్లాస్టిక్ వాడకం నిషేదించుట గురించి,సీజనల్ వ్యాధులపై అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సురేందర్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ వార్డ్ ఆఫీసర్లు, ఏలిమినేటీ మాధవరెడ్డి, R నర్సింహా ఝాన్సీ రాణి, సరస్వతి,కవిత, కె.శ్రీనివాస్, కే. కృష్ణ, డి.కృష్ణ, ఎన్. ఇస్తారీ, ఎన్. నర్సింహా మానస, రిసోర్సెస్ పర్సన్లు అండాలు, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంతటి ధవుర్భాగ్య పరిస్థితి ఇంకెన్నాళ్లు..!?

- రైతు రాష్ట్ర నాయకులు వేముల



**జయభేరి, ధర్మపురి :**
ఈనాటి రోజులలో ఇంతటి ధవుర్భాగ్య పరిస్థితి ఇంకా ఎన్నాళ్ళు చూడడటం జరుగుతుందో మరీ అని రైతు రాష్ట్ర నాయకులు 'వేముల విక్రమ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా లోని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వ్యవసాయ మండల అధికారి కార్యలయం, డివిజన్ అధికారి కార్యాలయంకు వెళ్లే సందర్భంలో కలుగుతున్న మురుగునీటి మడుగు వలన కలుగుతున్న ఇక్కట్లను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అటూ అధికారులు సిబ్బంది రైతులు ఎన్నో ఏళ్లుగా తీవ్రాతి తీవ్ర ఇక్కట్లు పడుతున్న సమస్య పరిష్కరించే నాధుడే కారువయ్యాడు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రతిపాదికన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. లేని పక్షంలో తగిన కార్యాచరణ చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీవినాయక రైతు మిత్ర సంఘము, కోసునూర్ పల్లె కార్యదర్శి బుక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న రేషన్ షాపుల బంద్

**జయభేరి, హైదరాబాద్ :**
రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఐదున ఒక్క రోజు రేషన్ షాపులను బంద్ చేసి తమ నిరసనను వ్యక్తం చేస్తామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తెలిపింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేష్ బాబు హనుమాన్లు మాట్లాడారు. ఎన్నికల సమయంలో రేషన్ డీలర్లకు 5000 గౌరవ వేతనం చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు పూర్తయిన ఇప్పటికీ హామీ నెరవేరలేదని అన్నారు. ఇదిలా ఉండగా తమకు రావలసిన కమిషన్లను సైతం చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా వంటి కష్టకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎంతో అండగానికి ఇచ్చిన రేషన్ డీలర్ల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. ఇచ్చే అరాకుర కమిషన్ను కేంద్ర రాష్ట్రాలు వేరువేరుగా ఇవ్వడంతో తాము ఆర్థికంగా చితికి పోతున్నామని చెప్పారు. రేషన్ డీలర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కమిషన్ ఇవ్వాలని గౌరవ వేతనం 5000 చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని అదే సమయంలో తమ సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితిలో నిరసనలకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు.

# రైతుల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించాలి

- రైతులకు సరిపడా యూరియా అందించాలి
- బహుజనుల ఆత్మగౌరవం, అభివృద్ధికోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఎస్పీ కి అధికారం ఇవ్వండి




**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 3 :**

చర్ల మండల కేంద్రంలోని రైతు సహకార భవన్ చర్ల సొసైటీ నూ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. సందర్శించిన క్రమంలో అక్కడ రైతులు (యూరియా)కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ మట్టినే నమ్ముకుని ఉన్న రైతన్నలు ధాన్యం పండించే క్రమంలో లక్షల రూపాయలను వడ్డీలకు సైతం లెక్కచేయకుండా అప్పులు తెచ్చి తిని తినక ఆరుగాలం కష్టించి ఆ పైసలను తను పండించే పంటపై దారపోస్తారని పంట చేతికి రావడం కోసం ఎరువులను పై మందులను పిచికారి చేస్తేనే తప్పా ఆ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. మరి అలాంటి సమయంలో రైతన్నలకు (యూరియా) ఎరువు బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పులు అరిగేలా సొసైటీలా చుట్టు తిరుగుతున్నారని ఇందుకు కారణం కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. రైతే రాజు, రైతు లేకపోతే దేశ అభివృద్ధి లేదు అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. పది ఎకరాలు వరి పంట పండించే రైతుకి ఒక్కటే యూరియా బస్తా ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని ఇందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని ఆయన అన్నారు. ఎరువు బస్తాల కోసం రైతులను ఈ ప్రభుత్వం కాళ్ల చెప్పులు అరిగేలా తిప్పడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తక్షణమే రైతులకు సరిపడా (యూరియా)నూ ఇతర ఎరువులను అందుబాటులోకి తెచ్చి రైతన్నలను కాపాడుకోవాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి లోబడి బాదిత రైతాంగాన్ని మొత్తం పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని తద్వారా రైతాంగాన్ని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. రైతుల పట్ల రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఏమాత్రం లేనటువంటి కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని అయన పిలుపునిచ్చారు. బహుజనుల ఆత్మగౌరవం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడుతున్న బహుజన సమాజ్ పార్టీని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల కోశాధికారి జహురుద్దీన్, ఈసీ మెంబర్ మడివి నందకిషోర్, సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్ కుమార్, బాదిత రైతాంగం, పాల్గొనడం జరిగింది.

# కొందుర్గు మండల అభివృద్ధికి నిధులు

- అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అంగన్వాడీ భవనాలు, కల్వర్టులు, వంతెనల మరమ్మత్తులకు భారీగా నిధులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన పార్లమెంటరీ సభ్యుడు పురుషోత్తం రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 03 :**

కొందుర్గు మండల అభివృద్ధికి నిధులు మంజూరు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా సమస్యల కోసం అడుగు ముందుకు వేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏర్పాటుచేసిన మీడియా సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభివృద్ధికి సంబంధించిన వివరాలను పార్టీ పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ; కొందుర్గు మండలానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో మహర్దశ వచ్చిందని అన్నారు. రూ.36 లక్షలతో మండలంలోని శ్రీరంగాపూర్, చెరుకుపల్లి, వెంకిర్యాలలో రెండు భవనాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఉత్తరాస్పల్లి టేకులపల్లి మధ్యన రోడ్డు మరమ్మతులకు రూ. 1 కోటి 26 లక్షలు, తంగేళ్లపల్లి, చించోడు గ్రామాల మధ్యన వందన మరమ్మత్తులకు 1 కోటి 98 లక్షలు, అదే విధంగా రేగడి చిలకమర్రి, తంగేళ్లపల్లి, గంగన్నగూడ రహదారుల పరిధిలో కల్వర్టులు, చిన్న వంతెనల మరమ్మతులకు 1 కోటి 36 లక్షలతో మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏకీకృత పాఠశాల కొందుర్గు మండలానికి మంజూరు చేయడంతో పాటు, పలు రహదారులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారని, ఆయన ఆధ్వర్యంలో కొందర్గుకు మండలం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా పురుషోత్తం రెడ్డి మీడియా ముందు వివరాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుని వారి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెంది తిరుపతి రెడ్డి, చెన్నయ్య, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 03:**

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా 15 మంది లబ్ధిదారులు ఇండ్లకు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముగ్గు పోసి, కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ఇండ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని, మిగతా అర్హులైన వారికి రెండో విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆర్థిక సమస్య ఉంటే మహిళ సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తామని, దానితోపాటు వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు, యాట పొట్టేలు అందజేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చొరవతో ఆలేరు నియోజకవర్గానికి మొదటి విడత 3700 ఇండ్లు మంజూరైనాయని అన్ని నిర్మాణ పనులు సాగుతున్నట్లు తెలిపారు. రాని వాళ్ళు అధైర్యపడవద్దని రెండో విడతలో అర్హులందరికీ అందజేస్తామని అన్నారు. గత పది ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే నియోజకవర్గంలో 3700 ఇండ్లు ఇవ్వడం ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్. ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ బొత్త రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఏలగల వెంకటేశ్వర్లు, బాబు నాయక్, మాజీ ఉపసర్పంచులు సముద్రాల వెంకటేష్, మనోహర్ రెడ్డి నాయకులు బాలు యాదవ్, జింకల ఎల్లేష్ యాదవ్, గుర్రాల కనకరాజు, సురేందర్ నాయక్ పాల్గొన్నారు.

# రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ

**జయభేరి, మంచిర్యాల సెప్టెంబర్ 3 :**

ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం లంచం తీసుకుంటూ పంచాయతీ సెక్రటరీ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ సెక్రటరీ పక్కల వెంకటస్వామి ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత బిల్లు కోసం ఆన్‌లైన్లో ఫోటోలు నమోదు చేసేందుకు లబ్ధిదారుడి వద్ద రూ. 30 వేల డిమాండ్ చేసి బుధవారం రూ. 20వేలు తీసుకున్నాడు. అక్కడే మాటువేసిన కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి డీఎస్పీ పి విజయ్ కుమార్ పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామిని కార్యాలయానికి తీసుకువచ్చి విచారణ జరిపి అరెస్టు చేసి కరీంనగర్ తరలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.



# క్రీడలు శారీరక దారుణ్యాన్ని పెంపొందిస్తాయి. ఎంఈఓ

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 03:**

క్రీడలు శారీరక దారుణ్యాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ వి. మాలతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్లో బుధవారం ఎస్ జి ఎఫ్ 69వ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడాకారుల్లో స్నేహభావం పెంపొందించి నాయకత్వ లక్షణాలను అలవరుస్తాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక స్థైర్యం పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, మండల వ్యాయమ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, చంద్రమౌళి, కవిత, రామ్మోహన్, ధనలక్ష్మి, రమేష్ రెడ్డి, సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 03:**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి కార్యదర్శి వి. మాధవి లత ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిషేధము ,వికలాంగుల హక్కులు దానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, బాలల ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రక్రియ, మానవ అక్రమ రవాణా, మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రోక్సో, బాలల అక్రమ రవాణా అంశాలపై లఘు చిత్రాలను విద్యార్థిని, విద్యార్థులకు చూపించారు. వసతుల లేమి పై తగిన సూచనలు చేసి మెరుగుపరిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బొమ్మల రామారం, తుర్కపల్లి మండలంలోని బాలల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణకై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ న్యాయ సహాయ న్యాయవాది గంధం నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 03:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ప్రక్కన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చెన్నరాజు లాస్య శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పోగుల మానస ప్రశాంత్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సింగం అశోక్, దుడుక కరుణాకర్, గణేష్, మహేష్, గోనె భరత్, సందీప్, హరీష్, పంచద్దుల రాకేష్, రావుల రాము, గోర్ల విశ్వనాథం, చిన్నరాజు మధు ,సురేష్, మహేష్ మండలి భాను ప్రకాష్ ,పోతరాజు మహేందర్, హరీష్, బేజ్జనమైన సాయి చందర్ ,సంపత్ ,కలకొండ వెంకటాచారి, చిన్నరాజు మహేష్, నరసింహులు, కనుక మహేందర్ పాల్గొన్నారు.

# ప్రీతి కేసు విచారణ వేగవంతం చేయాలి




**జయభేరి, విశాఖపట్నం:**

దళత సామాజిక వర్గానికి చెందిన గిరిజన బాలిక ప్రీతి మృతి కేసులో ప్రభుత్వం త్వరితగితిన విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విశాఖలో దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకూ విశాఖలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సంఘాల నేతలు పాల్గోని గళమెత్తారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిదిగా మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ హాజరయారు. జాతీయ దళిత బహుజన మహిళా అద్యక్షురాలు నాగ మల్లీశ్వరి పాల్గోన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విచారణ జరిపి చార్జ్ షీట్ వేస్తే ... గతవైసీపీ ప్రభుత్వ హయాంలో కేసు నిర్లక్ష్యానికి గురైందంటూ టిడిపి ప్రభుత్వ అనుకూల మీడియాలో వార్తలు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించేందుకు పార్టీ పెట్టానని చెప్పి గత ఎన్నికల సమయంలో బాలిక ఉదాంతాన్ని ఎన్నికల ప్రచారానికి వాడుకున్న పవన్ ఇప్పుడెందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సిబిఐకి అప్పగించిన నేదప్యంలో దీనిపై లోతుగా విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆటోలపై కేసు నమోదు

**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆటోలపై కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని కొండమల్లేపల్లి ఎస్ ఐ అజ్మీర్ రమేష్ అన్నారు. అందులో భాగంగా బుధవారం వాహనాల తనిఖీలలో భాగంగా కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్తున్న యజమానిపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. రోడ్డు నియమాలు పాటించకుండా సరైన ధ్రువపత్రాలు లేనట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన సూచించారు అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

# పాపం ఊరికే పోదు...

- ఇవాళ వాళ్ళేతన్నుకుని చస్తున్నారు
- సీఎం రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**

బీఆరెస్, కవిత వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని బతకనివ్వమని ఆనాడు శాసనసభ్యులు కాకుండా అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు. ఇవాళ వాళ్ళేతన్నుకుని చస్తున్నారు.. ఒకరినొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని అన్నారు. ఎవరూ అక్కర్లేదు వాళ్లను వాళ్ళే పొడుచుకుంటారు. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారు . కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు. పాపం ఊరికే పోదు.. ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి.. ఖచ్చితంగా అనుభవించాల్సిందే. ఒకరివెనక ఒకరు ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు. అంత చెత్తగాళ్ళ వెనక నేనెందుకు ఉంటాను. నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా.. నా వాళ్లకు తోడుగా ఉంటా . వాళ్ళ కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తులతో పొడుచుకుని హరీష్, సంతోష్ వెనక రేవంత్ రెడ్డి ఉన్నారని ఒకరంటే, లేదు లేదు కవిత వెనకాల రేవంత్ రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారు. మీరంతా దిక్కుమాలినవారని తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టారు. అన్నం తినేవారు ఎవరైనా మీ వెనక ఉంటారా ? దయచేసి మీ కుటుంబ పంచాయతీలనో... మీ కుల పంచాయతీలోనో.. మమ్మల్ని లాగకండి . మాకు ఎలాంటి ఆసక్తి లేదు. మిమ్మల్ని ఎప్పుడో ప్రజలు తిరస్కరించారు . కాలం చెల్లిన నోటు లాంటిది ఆ పార్టీ.. కాలగర్భంలో కలిసిపోతుంది. ప్రకృతి ఉంటుంది.. ప్రకృతి శిక్షిస్తుందని అన్నారు.

# నేడు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం




పెండ్యాల రామ్ కుమార్, మంథని

నగరం నిద్రపోతున్న వేళ... తొలి కోడి కూతకు ముందే అతడు మేల్కొంటాడు.రవి కిరణాలు ప్రసరించక మునుపే.. ఎముకలు కొరికే చలిలోనూ ప్రపంచాన్ని గుప్పిట పట్టి ఆ సంగతులన్నింటినీ ఇంటింటికీ చేర వేస్తాడు. తానెవరో కూడా కన్పించక... ఇలా వచ్చి, అలా వెళ్లిపోతాడు. పేరుకు మాత్రమే అతడు పేపర్ బాయ్...కానీ, అతడో సామాజిక సారథి.. వార్తా పత్రికలను పాఠకులకు చేర్చే నిత్య నూతన వారధి. అతనికి కూడా ఒక రోజు వుందోచ్.. ఈరోజు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. మొట్టమొదటి పేపర్ బాయ్ అమెరికాకు చెందిన బార్నీ ఫ్లాహెర్టీ. ఆ రోజుల్లో పేపర్ వెయ్యాలంటే అక్కడి ప్రజలు నామోషీగా భావించేవారు. బార్నీ మాత్రం డిగ్నిటీ ఆఫ్ లేబర్ అన్నట్టు తన పరిస్థితికి తగ్గట్టు తాను పేపర్ బాయ్‌గా చేస్తే తనకు ఖర్చులకు డబ్బులు వస్తాయని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పేపర్ బాయ్ గా చేరిపోయాడు. 1833 నాటికి అతడి వయస్సు 10 సంవత్సరాలు. ఆయన అప్పట్లో న్యూయార్క్ సన్ పేపర్ వేసేవాడు. తెల్లవారకముందే దిన పత్రిక ఇంటికి చేరవేస్తుండడంతో ఇతర పేపర్ల వినియోగదారులు సైతం బార్నీ వేసే న్యూయార్క్ సన్ పేపర్‌నే కోరుకున్నారు.

దీంతో అనతికాలంలోనే ఆ పత్రిక చందాదారులు రెట్టింపయ్యారు. బార్నీ అనంతరం మరికొందరు పేపర్ బాయ్‌గా చేరినా వారందరికీ అతడే ఆదర్శంగా నిలిచారు. బార్నీ సేవలు గుర్తించిన పత్రికా యాజమాన్యం అతడికి మరిన్ని బాధ్యతలు అప్పగించింది. పేపర్ బాయ్‌గా చాలా మంది పాఠకుల హృదయాల్లో స్థానం సంపాదించిన బార్నీ పుట్టినరోజు (సెప్టెంబర్ 4)ను ఆయా పత్రికా సంఘాల నాయకులు పేపర్ బాయ్స్ డే గా ప్రకటించారు. నాటి నుంచి ప్రపంచంలోని అన్ని పత్రికల యాజమాన్యాలు బార్నీ పుట్టిన రోజున పేపర్ బాయ్స్‌డేగా ఫాలో అవుతున్నాయి. ఇదిలా ఉండగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోసియేషన్ 125 వార్సికోత్సవం సందర్భంగా బార్నీ గౌరవార్థం అతడి కాంస్య విగ్రహాన్ని 2005లో ఏర్పాటు చేసింది. కత్తిమీద సాములాంటిదే పేపర్‌బాయ్ పని అంటే.. ఏదో పేపర్లు తీసుకొని ఉదయం ఇళ్ల వద్ద వేసి వెళ్లిపోతారని అనుకుంటారు అంతా. అయితే ఇందులో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎందరో పాత్రికేయులు రేయింబవళ్లు శ్రమించి సేకరించిన వార్తలను సబ్‌ఎడిటర్లు సరిచేసి ముద్రణ ఆమోదయోగ్యంగా మలుస్తారు. ఆ తర్వాత ముద్రించబడ్డ దిన పత్రికలను పాఠకులకు చేరవేయాల్సిన బాధ్యత పేపర్‌బాయ్‌లదే. తెల్లవారుజామున 3.30 గంటలకు ముందే పేపర్‌బాయ్‌లు నిద్రలేచి సైకిల్‌పై బయలుదేరి పేపర్ కట్టలు వచ్చే పాయింట్లకు చేరుకుంటారు. దినపత్రికలను సర్దుకున్నాక పై అంతస్థులో ఉన్న ఇళ్లకు పేపర్‌ను ఎగరవేసేందుకు తాడుతోనూ, పేపర్‌నే పొట్లంగా మలిచి ఆ కట్టలను సైకిల్‌పై సర్దుకుని బయలు దేరుతారు. తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగిపోతారు.

పేపర్ వేసే క్రమంలో సైకిల్ లేదా ద్విచక్ర వాహనం మరమత్తులకు గురవడం, ఆరోగ్యం బాగలేక నిద్ర లేవడం ఆలస్యమైతే ఇక తిట్ల దండకాలే. బిల్లులు సకాలంలో వసూలు చేయకపోతే ఏజెంట్లు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం ఇలా చాలా బాధలే ఉన్నాయి.... ఎందరో మహనీయులు: భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్‌బాయ్‌గా పని చేశారు. తన విద్యార్థి దశలో పుస్తకాల ఖర్చుల కోసం తెల్లవారుజామునే లేచి ఇంటింటా పేపరు వేసేవారు. ఇక ప్రఖ్యాత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ కూడా పేపర్‌బాయ్‌గా పని చేశారు. స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న రోజుల్లో బాలగంగాధర్ తిలక్ సైతం పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్‌బాయ్‌గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహనీయులు, మహాను బావులు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే.



# నేను ఏ పార్టీలో చేరను

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 3:

బీఆర్ఎస్ నుంచి సస్పెండైన ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి సొమ్ముతో 2018లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ నిధులు ఇచ్చారని, కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కుట్ర చేశారని ఆరోపించారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటములకు కూడా హరీషే కారణమని పార్టీ నుంచి తన సస్పెన్షన్‌కు ఆయనే కారణమని కవిత అన్నారు. తాను ఏ పార్టీలో చేరబోనని.. తెలంగాణ జాగృతి కార్యకర్తల అభిప్రాయాలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత మాజీమంత్రి హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ అయ్యాక ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆమె.. కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చిన అవినీతి సొమ్ముతో 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీష్ అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని ఆరోపించారు. ఏదైనా అటు ఇటూ అయితే తన వద్ద ఎమ్మెల్యేలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఫండింగ్ చేశారన్నారు. నిజామాబాద్‌లో తన ఓటమికి, కేసీఆర్, కేటీఆర్ ఓటమికి కూడా హరీష్ రావు కుట్రలు చేశారని ఆరోపించారు.కేటీఆర్‌ను ఓడించేందుకు సిరిసిల్లకు రూ.60 లక్షలు పంపించారన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఓటమలుకు కూడా హరీషే కారణమని అన్నారు. జగ్గారెడ్డి, విజయశాంతి, విజయరామారావు, రఘునందన్ రావు, ఈటల వంటి వారు పార్టీ వీడింది హరీష్ రావు వల్లేనని అన్నారు. ఆ ఆరడుగుల బుల్లెట్ ఇప్పుడు తనకు గాయం చేసిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి తాను 20 ఏళ్లు సేవలు చేస్తే కుట్రలు చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయ్యేలా చేశారన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావుపైనా సంచనల కామెంట్స్ చేశారు. సంతోష్ కూరలో ఉప్పు లాంటి వాడని అన్నారు. హరితహారం కేసీఆర్ పెడితే.. గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో నకిలీ కార్యక్రమం చేపట్టాడని అన్నారు. చిరంజీవి, ప్రభాస్ లాంటి సినీ నటులను మోసం చేసి గ్రీన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొనేలా చేసి ఫారెస్ట్‌ను కొట్టేద్దామని సంతోష్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. తనకంటూ ఓ కోటరి పెట్టుకొని తన స్నేహితులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ కుమార్‌లకు పదవులు ఇప్పించుకున్నారన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తాను కాంగ్రెస్, బీజేపీలో వెళ్తున్నాంటూ ప్రచారం జరుగుతోందని కవిత వెల్లడించారు.తన రాజకీయ భవిష్యత్తుపైనా క్లారిటీ ఇచ్చారు. తాను ఏ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగా జాగృతి పని చేసిందని.. అందుకే తెలంగాణ జాగృతి కార్యకర్తలు, సామాజిక తెలంగాణ మేధావులు, అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకొని కార్యచరణ ప్రకటిస్తానని కవిత స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో తనకు ఒకటే ఒక బాధ ఉందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు పక్కన పెడితే తన తల్లిని కలుసుకోలేక పోతున్నాననే బాధ కలుగుతుందని అన్నారు. పార్టీ అధినేత, తన తండ్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కవిత వెల్లడించారు.

# వాజేడు, వెంకటాపురం మండలాలలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

- నిర్ణీత రుసుము కంటే అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు
- అతి త్వరలో నూతన శాశ్వత ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు - ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి. దేవేందర్

✍ జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 3 :



ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత రుసము కంటే అదనంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ అన్నారు. వాజేడు, వెంకటాపురం (నూ) మండలాల్లోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాక, పాత్రపురం, మొర్రవానిగూడెం గ్రామాల్లోని పలు మీ సేవ కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మీ సేవ కేంద్రాల నిర్వహకులకు పలు సూచనలను అందించారు. మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సర్వీసులు మంచిగా అందించాలని అన్నారు.ఈఎస్డి గైడెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపాలని సూచించారు.మీసేవ, భూభారతి, లేబర్ ఇన్సూరెన్స్ లాంటి ప్రభుత్వ సర్వీసులతో పాటు పలు ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్,భూభారతికి సంబంధించిన ఫ్లెక్సీలు,మీసేవ లోగో,తహాసిల్దార్, ఈడీఎం,పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు.

మండలాలలో ఒక్క ఆధార్ కేంద్రంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా వాజేడు, వెంకటాపురం మండల కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లకు సూచించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్, మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

✍ జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 3 :




ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో మరి కాల సబ్ సెంటర్ రంగరాజపురంలో ఏటూర్ నాగారం ఐ.టి.ఐ.ఏ జిల్లా ఉప ఆరోగ్య శా అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామం లోని గిరిజనులందరికీ వైద్య పరీక్షలు ఇద్దరికీ జ్వరం లక్షణాలు ఉండడంతో వారికి ఆర్ డిటి పరీక్షలు చేసి మలేరియా జ్వరం కాదు మామూలు జ్వరం అని గుర్తించి మందులు ఇచ్చారు. అనంతరం డాక్టర్ క్రాంతి కుమార్ ప్రజలతో మాట్లాడుతూ జ్వరాలు వేస్తే అశ్రద్ధ చేయకుండా పీహెచ్సీ కి రావాలని ఆయన అన్నారు. పి హెచ్ సి లో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. సురక్షితమైన సుఖ ప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావాలని గర్భిణీ మహిళలకు సూచించారు. చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. వర్షా కాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిలవ లేకుండా చూసుకోవాలని దోమ తెరలను వినియోగించుకోవాలని ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే తీసుకోవాలంటూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై గిరిజనులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి. ఆదిలక్ష్మి. సూర్య కుమార్, రోజా. రాణి. సునీత మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా డిమాండ్ గా మారిన దామోదరం సంజీవయ్య జిల్లా పేరు

- ప్రజల్లో విస్తృత ప్రచారం....

✍ జయభేరి, కర్నూలు :



కర్నూల్ జిల్లాకు ప్రజల ముఖ్యమంత్రి రాజకీయాలకు విలువలు నేర్పిన ఆదర్శ రాజకీయనాయకుడు దామోదరం సంజీవయ్య రి పేరును కర్నూల్ జిల్లాకు పెట్టాలని గత రెండువారాలుగా దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో భాగంగా నేడు కర్నూల్ జిల్లా కోర్ట్ ఆవరణలో వందలాది మంది న్యాయ వాదులతో దామోదరం సంజీవయ్యజిల్లాకు మద్దతుగా సంతకాలు సేకరించారు. కర్నూల్ బార్ అసోసియేషన్ నాయకులు శ్రీ హరినాథ్ చౌదరి ప్రధాన కార్యదర్శి కే. వెంకటేశ్వర్లను కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా న్యాయవాదులను ఉద్దేశించి దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దాసరి రామశేషయ్య కన్వీనర్ జె. వి కృష్ణయ్య గౌరవ సలహాదారు దామోదరం రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రజా భీష్టాన్ని మన్నించి ప్రభుత్వం రాజకీయాల్లో విలువలతో జీవించిన వ్యక్తి దామోదరం సంజీవయ్య పేరు పెట్టి వారి పట్ల గౌరవాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి నాయకులు dr. గోవర్ధన్ వర్మ పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నూతనంగా సెమీ డీలక్స్ బస్సు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లా మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నూతనంగా ఏర్పాటు చేసిన సెమీ డీలక్స్ బస్సును డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. దేవరకొండ నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి డిండి, అచ్చంపేట మీదుగా మధ్యాహ్నం 12:45 గంటలకు మద్దిమడుగు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి అక్కడ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు దేవరకొండ చేరుకుని, సాయంత్రం 6 గంటలకు మాచర్లకు బయలుదేరి రాత్రి 8 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. మరుసటి రోజు ఉదయం 6:30 మాచర్లలో బయలుదేరి 8:30 దేవరకొండ చేరుకుంటుందని తెలిపారు. ఈ బస్సులో మహాలక్ష్మి పథకం వర్తించదని అన్నారు. దేవరకొండ ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ వెలుగు కృష్ణయ్య ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు సమద్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు నేర్పిన గురువు జ్ఞాపకార్థం బియ్యం, బిస్కెట్స్, పండ్లు పంపిణి




✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో జూలూరు శ్రీనివాస్ తన చిన్ననాటి గురువు కీర్తిశేషులు MD ఖలీలోద్దీన్ రిటైర్డ్ గజిటెడ్ హెడ్మాస్టర్ జ్ఞాపకార్ధం 25 కిలోగల బియ్యం, వృద్ధ మాతలకు బిస్కెట్స్, అరటి పండ్లు అందజేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఊహ తెలిసినప్పటినుండి నేను 25 సంవత్సరాల వయస్సు వరకు వారి ఇంట్లో వుంది ఒక కొడుకుగా పెరిగినాను, చదువు, సంధ్యలు వారి నుండే నేర్చుకున్నాను, ఈ రోజు నేను ఒక స్థాయిలో వున్నాను అంటే అది ఖాలీలోద్దీన్ సారు పుణ్యమే అని గర్వంగా చెప్పుకోగలను. అయన జ్ఞాపకార్ధం ఈ రోజు ఈ కార్యక్రమం చేయుటలో నాకు సహకరించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. అంకం చంద్రమౌళి మాట్లాడుతూ 20 సంవత్సరాల నాటి గురువును గుర్తుంచుకొని అయన గుర్తుగా ఈ సహాయం చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు అలంపల్లి శ్రీనివాసులు, బలరాములు, బొల్లెద్దు లక్ష్మయ్య, మౌలానా, అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, జయలక్ష్మి, యాదమ్మ, కళావతి, కేర్ టేకర్ జానకి, వృద్ధమాతలు తదితరులు పాల్గొన్నారు.

# Dr. APJ అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు




✍ జయభేరి, దేవరకొండ :

హైదరాబాద్ లో సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియం లో "SOORTHY" Dr.APJ. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు 2025కు గాను లావుడియా బాషా చౌహాన్ అవార్డు అందుకున్నారు 25. YEAR S. నుండి నిరుపేద మహిళాలకు టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషన్, నర్సింగ్ కోర్సు లలో శిక్షణ అందిస్తూ ముందుకు సాగుతున్న బాషా చౌహాన్ ను గుర్తించి, ఈ అవార్డును ఎంపిక చేయడం జరిగింది. అందుకు గాను అవార్డు ను అందించిన పెద్దలందరికీ భాష నాయక్ ధన్యవాదాలు తెలియజేసినారు. లావుడి తండా.. మారు మూల గ్రామములో పుట్టిన గిరిజన ముద్దు బిడ్డ కు ఇలాంటి అరుదైన జాతీయ అవార్డు రావడం అభినందనీయమని పలువురు పెద్దలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



✍ జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 03 :


గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీ, స్వర్ణగిరి గణపతి, గాంధీనగర్ కాలనీ, కాలేజి రోడ్డు పలు వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.. పూజ కార్యక్రమం అనంతరం గణపతి మండపాల ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతాప్ రెడ్డిని ఆయా మండపాల సభ్యులు శాలువతో సన్మానించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణనాథుడ్ని కొలుస్తారన్నారు. ప్రజలందరి నవరాత్రి పండుగ సందర్భంగా వారి జీవితాల్లో వెలుగులు నింపాలన, ప్రతి ఒక్కరు ఉన్నతమైన స్థాయిలో విద్యా ఉద్యోగ వ్యాపార రంగాలు రాణించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్ అప్పి (మురళి), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహేష్ రాజమౌళి సినిమా రెండు పార్ట్‌లుగా వస్తుందా..

ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో 'బాహుబలి'తో ఓ కొత్త ట్రెండ్‌ను ప్రవేశపెట్టారు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి. ఒకే కథను రెండు భాగాలుగా నిర్మించి, ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో ఆయన వేసిన బాట తర్వాతి దర్శకులకు ప్రేరణగా మారింది. అప్పటి వరకు సీక్వెల్స్ చేసినా, కథను ముందుగానే ప్లాన్ చేసి రెండు పార్టులుగా తీసుకురావడం 'బాహుబలి' నుంచే మొదలైంది. ఆ దారిలోనే తర్వాత 'కేజీఎఫ్', 'పొన్నియన్ సెల్వన్' వంటి భారీ ప్రాజెక్టులు వచ్చాయి. త్వరలో 'కల్కి 2898 ఏ.డి', 'సలార్' లాంటి చిత్రాలు కూడా అదే ట్రాక్‌లో రాబోతున్నాయి. ఇప్పుడు రాజమౌళి కూడా మళ్లీ అదే మార్గంలో అడుగులు వేయనున్నారు అనే టాక్ వినిపిస్తుంది..
సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం "SSMB29" పేరిట పిలవబడుతుంది. ఈ మూవీ గత కొద్ది రోజులుగా శర వేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్రం గ్లోబ్ ట్రాటింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతోంది. హీరో పుట్టినరోజు సందర్భంగా ప్రీ లుక్ విడుదల చేశారు. నవంబర్‌లో ఫస్ట్ లుక్ విడుదల చేయనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. తాజాగా కెన్యాలో ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి. షూటింగ్ కోసం రాజమౌళి తన టీంతో కలిసి కెన్యా వెళ్లగా, అక్కడి ప్రభుత్వ ప్రతినిధులను కలిశారు. క్యాబినెట్ సెక్రటరీ స్వయంగా రాజమౌళితో దిగిన ఫోటోలను షేర్ చేస్తూ, ఈ చిత్రం 120 దేశాల్లో విడుదల కానుందని వెల్లడించారు.
మరోవైపు , ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుందని కెన్యా మీడియా వెల్లడించింది. అంటే మరోసారి రాజమౌళి 'బాహుబలి' మోడల్‌ను ఫాలో అవుతున్నట్లు అర్థం అవుతుంది. కాని విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం ఒక పార్ట్‌గానే వస్తుందని అంటున్నారు. దీనిపై రాజమౌళి ఎప్పుడు క్లారిటీ ఇస్తారో చూడాలి. SSMB29లో కొంత భాగం ఆఫ్రికా నేపథ్యంలో సాగుతుంది. ముఖ్యంగా కొన్ని కీలక సన్నివేశాలని కెన్యాలో చిత్రీకరించనున్నారు. ఈ భారీ ప్రాజెక్టులో మహేష్ బాబుతో పాటు గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్, తమిళ స్టార్ ఆర్. మాధవన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత కేఎల్ నారాయణ, దుర్గా ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# 'స్పిరిట్'లో సూపర్ నేచురల్ ఎలిమెంట్స్?



ప్రభాస్ నటించనున్న 'స్పిరిట్' చిత్రం ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న చిత్రమిదే కావడంతో పాన్ ఇండియా స్థాయిలో హైప్ క్రియేట్ అయింది. ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. నిజాయతీ కలిగిన పోలీస్ అధికారి కథ ఇదని, ఇంటెన్స్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కించబోతున్నామని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అనేక సందర్భాల్లో చెప్పారు. తాజాగా ఈ సినిమా కథాంశం గురించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటికొచ్చింది. ఇది కేవలం పోలీస్ కథాంశం మాత్రమే కాదని, ఇందులో డార్క్ సూపర్ నేచురల్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని వార్తలొస్తున్నాయి. వీటిలో నిజానిజాలు ఎలా ఉన్నా.. హెయిర్‌స్టైల్, డ్రెస్సింగ్ మొదలుకొని ప్రతీ అంశంలో ప్రభాస్‌ను వినూత్న పంథాలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సిద్ధమయ్యారని చెబుతున్నారు. ఈ పోలీస్ పాత్ర కోసం ప్రభాస్ బరువు బాగా తగ్గి స్లిమ్‌గా కనిపించబోతున్నారట. ఇప్పటికే లుక్ టెస్ట్ పూర్తయిందని, మరికొద్ది రోజుల్లో 'స్పిరిట్' సెట్స్ మీదకు వెళ్తుందని తెలిసింది.

# సమంత పాత్రను మిస్ చేసుకున్న..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సినిమాల క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. చిరుత సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన చరణ్.. రంగస్థలం సినిమాతో నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. రామ్ చరణ్ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన మూవీ ఇది. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో చిట్టిబాబు పాత్రలో చరణ్ యాక్టింగ్ అద్భుతమనే చెప్పాలి. వినికిడి సమస్య ఉన్న పాత్రలో చరణ్ నటన జనాలను కట్టిపడేసింది. 1980వ దశకంలో ఒక ఊరిలో జరిగే కథను ఆధారంగా వచ్చిన ఈ చిత్రంలో చరణ్ అన్న కుమార్ బాబు పాత్రలో ఆది పినిశెట్టి, ఊరి పెద్ద ఫణీంద్ర భూపతి పాత్రలో జగపతి బాబు నటించారు. ఇక ఇందులో చరణ్ సరసన సమంత కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో సమంతకు సైతం మంచి క్రేజ్ వచ్చింది. అయితే ఇందులో సమంత కంటే ముందు అనుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా.. ? అంతేకాదు ఆ హీరోయిన్ తో రెండు షెడ్యూల్స్ కూడా చేశారట. కానీ ఆ తర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుందని వార్తలు వచ్చాయి. ఆమె ఎవరో కాదు.. మలయాళ ఈ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. రంగస్థలం సినిమాలో రామ్ చరణ్ సరసన సామ్ కంటే ముందు అనుపమను సెలక్ట్ చేశారట. అయితే ఈ చిత్రంలో పల్లెటూరి అమ్మాయి పాత్రలో బర్రెలను కడగడం, చెరువులో తోమడం వంటివి చేయాల్సి వచ్చింది. దీంతో అనుపమ ఈ సినిమా నుంచి తప్పుకుందట. ఆ తర్వాత ఆమె స్థానంలోకి సమంతను తీసుకున్నారు సుకుమార్. ఈ మూవీలో సమంత యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. రామలక్ష్మి పాత్రకు ప్రాణం పోసింది సామ్. అయితే అనుపమ నిజంగానే ఈ సినిమా నుంచి తప్పుకుందా ? అనే విషయంలో మాత్రం క్లారిటీ రాలేదు. ప్రస్తుతం తెలుగు, మలయాళం చిత్రాల్లో నటిస్తుంది అనుపమ.

# ప్రభాస్ ను రిజెక్ట్ చేసిన హీరోయిన్..



సాహో సినిమాను రిజెక్ట్ చేసిన హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ హీరోయిన్ కత్రినా కైఫ్. సాహో మూవీ కోసం ముందుగా కత్రినా కైఫ్ ను సంప్రదించారు మేకర్స్. కానీ ఆమె ఈ సినిమా చేసేందుకు నిరాకరించిందని టాక్. చివరకు ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ ను తీసుకున్నారు. దాదాపు రూ. 350 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 435 కోట్లు వసూలు చేసింది. భారతదేశంలోనే ఈ చిత్రం రూ. 150 కోట్ల నికర కలెక్షన్లను క్రాస్ చేసింది. సాహో కోసం కత్రినా కైఫ్ మొదటి ఎంపిక కానీ బాహుబలి 2 విడుదలకు ముందు ఆ పాత్రను తిరస్కరించింది. అయితే ఆమె కోసం మేకర్స్ దాదాపు 6 నెలలు వెయిట్ చేసినట్లు సమాచారం. ఆ తర్వాత ఈ సినిమా కోసం శ్రద్ధా కపూర్ ను తీసుకున్నారు. ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలోని సాంగ్స్ సూపర్ హిట్ అయ్యాయి.

# ఘాటి ప్రమోషన్స్ టైం.. అనుష్కతో చిట్‌చాట్ చేసేందుకు రెడీగా ఉన్నారా..?



లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది టాలీవుడ్ బ్యూటీ అనుష్కా శెట్టి (Anushka Shetty). ఈ భామ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి (Ghaati). క్రిష్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. లో ప్రొఫైల్ మెయింటైన్ చేసే బెంగళూరు భామ అనుష్క ఘాటి చిత్రాన్ని పబ్లిక్‌గా ప్రమోషన్స్ చేయడం లేదని తెలిసిందే. అయితే ఇటీవలే టాలీవుడ్ యాక్టర్ దగ్గుబాటి రానాతో కలిసి ఫోన్‌కాల్‌లో సంభాషించి ప్రమోషన్స్‌లో పాల్గొన్నది స్వీటీ. ఆ తర్వాత రెడ్ ఎఫ్ఎం రేడియోలో కూడా ప్రత్యక్షమై ఘాటిని ప్రమోట్ చేసింది. అయితే మరో రెండు రోజుల్లో సినిమా థియేటర్లలో సందడి చేయనున్న నేపథ్యంలో ఇక అభిమానులతో నేరుగా మాట్లాడేందుకు రెడీ అయింది అనుష్క. ఎక్స్‌లో నేడు సాయంత్రం 6:30 గంటలకు ఈ సెషన్ లైవ్ మొదలు కానుంది. సోషల్ మీడియా ద్వారా అభిమానులతో చిట్‌చాట్ చేసేందుకు ఎక్స్‌లో అందుబాటులోకి రానుంది. ఎక్స్‌లో సాగనున్న ఈ సెషన్‌కు యూవీ క్రియేషన్స్ హోస్ట్‌గా వ్యవహరించనుంది. ఇంకేంటి మరి అనుష్కను ఘాటి గురించి ఏమైనా ప్రశ్నలు అడగాలనుకునే అభిమానులు రెడీగా ఉండండి.
యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో చైతన్య రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com